నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 సంచిక: 51 | సోమవారం, 20 జూలై 2026 | పేజీలు - | వెల : 3/-




# గాంధీభవన్‌కు రావొద్దు

## క్షేత్రస్థాయిలోనే ఉండండి

- నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- ఎస్ఐఆర్‌పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ఉత్తమంగా పనిచేసే 100 మంది బీఎల్‌ఏలకు రాహుల్‌గాంధీతో భేటీ అవకాశం



**వాస్తవ తెలంగాణ** ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తెలంగాణ ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పార్టీ నాయకత్వాన్ని అప్రమత్తం చేశారు. ఎస్ఐఆర్ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ఉండి ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌పై గురువారం నిర్వహించిన వర్చువల్ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఎస్ఐఆర్ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

### మంత్రులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని..

ఎస్ఐఆర్ బాధ్యతలు అప్పగించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, పార్టీ ఇన్‌చార్జిలంతా తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాల వారీగా మంత్రులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, తుది బాధ్యత వారిపైనే ఉంటుందని స్పష్టం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమన్వయ బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వహించాలని సూచించారు.

### ఆగస్టు 3 వరకు క్షేత్రస్థాయిలోనే ఉండాలి

ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించిన నేపథ్యంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రేవంత్‌రెడ్డి సూచించారు. సోమవారం నుంచి 10 మంది ఇన్‌చార్జి మంత్రులు జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొంటూనే ఎంపీలు తమకు కేటాయించిన ప్రాంతాల్లో సమీక్షలు కొనసాగించాలని ఆదేశించారు. బాధ్యతలు నిర్వర్తించని ఎంపీలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 489 ఎస్ఐఆర్ సమావేశాలు నిర్వహించినట్లు సీఎం తెలిపారు. వెనుకబడిన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కొందరు నాయకులు హైదరాబాద్‌కే పరిమితమై క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

### గాంధీభవన్ చుట్టూ తిరిగితే పదవులు రావు

ఆగస్టు 3 వరకు నాయకులు ఎవరూ గాంధీభవన్‌కు రావొద్దని సీఎం స్పష్టం చేశారు. పార్టీ పదవులు, ఛైర్మన్ పదవుల కోసం గాంధీభవన్ చుట్టూ తిరిగేవారికి ప్రాధాన్యం ఉండదని తేల్చిచెప్పారు. జూలై 30న మరోసారి సమగ్ర సమీక్ష నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలను పరిశీలిస్తామని తెలిపారు.

### బీఎల్‌ఏల పనితీరుపై ప్రత్యేక దృష్టి

బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ) నివేదికలపైనే ఆధారపడకుండా పార్టీ తరఫున పనిచేస్తున్న బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) నివేదికలను కూడా పరిశీలించాలని సీఎం ఆదేశించారు. బీఎల్‌ఏలతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ క్షేత్రస్థాయిలో వారి సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. రానున్న పది రోజులు నాయకులంతా నియోజకవర్గాల్లోనే పర్యటించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గాంధీభవన్ బృందం బీఎల్ఏ, బీఎల్ఓ నివేదికలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అత్యుత్తమ పనితీరు కనబరిచిన 100 మంది బీఎల్‌ఏలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని కలిసే అవకాశం కల్పించడంతో పాటు ఆయనతో ఫొటో దిగే అవకాశం ఇస్తామని ప్రకటించారు.

# రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ మరింత కట్టుదిట్టం

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను మరింత కట్టుదిట్టం చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం హైదరాబాద్‌లోని రవాణా కమిషనర్ కార్యాలయంలో రవాణా శాఖ అధికారులతో జరిగిన



సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఓవర్‌లోడింగ్ చేస్తున్న వాహనాలు, త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనాలు, ఫిట్‌నెస్ లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనాలను అవసరమైతే సీజ్ చేయాలని ఆదేశించారు. చెక్‌పోస్టులు రద్దు చేసిన సమయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత బలోపేతం చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందిని మరింత సమర్థవంతంగా వినియోగించి తనిఖీలను పెంచాలని సూచించారు. జూన్ ఎనిమిది నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేసిన మొబైల్ స్క్వాడ్ల పని తీరును సమీక్షించారు. త్రైమాసిక పన్నులు చెల్లించని వాహన యజమానులపై భారీ జరిమానాలు విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేయాలని చెప్పారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్లీపర్ బస్సుల్లో నిబంధనలను కఠినంగా అమలుచేయాలని స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబరితి, అదనపు జేటీసీ రమేష్, జేటీసీలు మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య, డీటీసీలు రవీందర్ కుమార్, వెంకటరమణ, సురేష్ రెడ్డి , ప్రమీల, వాణి, సదానందం, ఆఫ్రిన్ ఓఎస్డి సైదులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ నయవంచనే

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** యూత్ డిక్లరేషన్ పేరుతో యువతను కాంగ్రెస్ పార్టీ దారుణంగా మోసం చేసిందనీ, నయవంచనకు గురిచేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఉద్యోగాలను భర్తీ చేయని కాంగ్రెస్ పార్టీకి యువత ఇక డెత్ డిక్లరేషనే రాస్తుందని హెచ్చరించారు. శనివారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సదస్సు' నిర్వహించింది. యువతీ, యువకులు వేలాదిగా తరలొచ్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ మాయమాటలతో యువతను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన యూత్ డిక్లరేషన్ పెద్ద మోసమనీ, ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ఓ బురిడీ పత్రాన్ని విడుదల చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు చేసిన మోసాన్ని యువత మార్చిపోదనీ, గుర్తుపెట్టుకుని కచ్చితంగా గుణపాఠం చెప్తుందని అన్నారు. మూడేండ్ల క్రితం అశోక్ నగర్ చౌరస్తాలో చాయ్ తాగుతూ నిరుద్యోగులతో దిగిన ఫొటోలు, ఇచ్చిన జూటా హామీలు గుర్తున్నాయా? అని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇచ్చిన హామీల అమలు, ఉద్యోగాల భర్తీ గురించి ప్రభుత్వాన్ని నిలదీస్తే ఎక్కడికక్కడ అక్రమ అరెస్టులతో వేధింపులతో అవహేళనతో కాంగ్రెస్ ప్రభుత్వం అణిచివేస్తున్నదని అన్నారు. 'యూత్ డిక్లరేషన్' హామీల పరిస్థితి ఏమైందని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే ఇస్తామన్న రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్‌తోపాటు నెలకు రూ.నాలుగు వేల నిరుద్యోగ భృతి ఏదని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం



ఉద్యోగాల నోటిఫికేషన్లను ఇవ్వడం పక్కనబెట్టి, 'లూటీఫికేషన్' (దోపిడీ) లో మునిగిపోయిందని ఆరోపించారు. జాబులు ఇవ్వడం లేదు కానీ రాహుల్‌గాంధీ జేబులు నింపుతున్నారని అన్నారు. అశోక్ నగర్, దిల్‌షుక్‌నగర్ వేదికగా కొలువులు అడుగుతున్న నిరుద్యోగులపై రేవంత్ రెడ్డి సర్కార్ లాఠీఛార్జీలు, అర్ధరాత్రి అరెస్టులతో దమనకాండ సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు అడిగితే "ఎండ్రిన్ తాగి చావండి, బావిలో దూకండి'' అంటున్న సీఎం రేవంత్‌రెడ్డి అహంకారానికి, కాంగ్రెస్ సర్కారుకు రాబోయే రోజుల్లో యువత ఘోరి కట్టడం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. హిట్లర్ కంటే దారుణమైన ముగింపును చూస్తారని అన్నారు. బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ ఖాతాలో వేసుకుంటున్నారని విమర్శించారు. కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి 70 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్టు నిరూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

**ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇకపై మరో లెక్క**

కాంగ్రెస్ చేస్తున్న మోసాలను చూస్తూ కూడా తెలంగాణ మేధావులు మౌనంగా ఉండడం ఆవేదన కలిగిస్తోందని కేటీఆర్ అన్నారు. "జీనా హై తో మర్నా సీఖో.. కదమ్ కదమ్ పర్ లడ్నా సీఖో'' అంటూ కొట్లాడిన యువతరం ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తే పాలకుల కుర్చీలు కూలిపోవడం, పీఠాలు కదిలిపోవడం ఖాయమని హెచ్చరించారు. ఇప్పటిదాకా ఒక లెక్క ఇకపై మరో లెక్క అని అన్నారు. ప్రజాస్వామ్యయుతంగానే కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను నిరంతరం ఎండగడతామని చెప్పారు."

యువతకు ఏ కష్టం వచ్చినా ఒక అన్నగా, సోదరుడిగా నేను ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను. 2028లో ఖచ్చితంగా మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారు. రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో యువత ఆకాంక్షలకు న్యాయం చేసే బాధ్యత నాది" అని కేటీఆర్ అన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఉన్మాదం, అహంకారం తలకెక్కించుకున్న రేవంత్‌రెడ్డికి తగిన సమయంలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# ఆర్టీసీ కార్మికుల హక్కుల పరిరక్షణ టీజేఎంయూతోనే సాధ్యం.. టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్.** ఆర్టీసీ కార్మికుల హక్కుల పరిరక్షణ టీజేఎంయూతోనే సాధ్యమని టీపీసీ ప్రధాన కార్యదర్శి, టీజేయంయూ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ డిపో కార్మికులతో సమావేశమై అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఆర్టీసీ కార్మికులను వంచించి మోసం చేసిందన్నారు. తెలంగాణ సాధనలో ఆర్టీసీ కార్మికులకు కీలక పాత్ర పోషించినప్పటికీ, తెలంగాణ సాధించిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల హక్కులను కాలరాశాడన్నారు. 2017లో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం టీజేఎం యూను స్థాపించి, అనేక పోరాటాలను చేయడం జరిగిందన్నారు. 2019లో 97 డీపోలో కార్మికుల చైతన్య యాత్రను చేసి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని పోరాటాలు చేసి, ఆ దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా ఆర్టీసీ కార్మికులను కూడా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు రావడమే కాకుండా అన్ని వసతులు కల్పిస్తామని, సమాజంలో కూడా గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవాణా మంత్రి పొన్నాల ప్రభాకర్ లు, కార్మికులు సంక్షేమానికి, ఆర్టీసీ పరిరక్షణ చర్యలు చేపట్టారన్నారు. అందువల్ల త్వరలో జరగనున్న గుర్తింపు ఎన్నికల్లో టీజేఎంయూ ను బలపరచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎంయూ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పల్లె కృష్ణమూర్తి, సంగారెడ్డి రీజినల్ సెక్రెటరీ అంజయ్య గౌడ్, స్థానిక కార్మికులు పాల్గొన్నారు. అంతకుముందు తోపాజి అనంత్ కిషన్, హనుమంతు ముదిరాజ్, పల్లె కృష్ణమూర్తి, అంజయ్య గౌడ్ స్థానిక మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శెట్కర్, డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి కలిసి నారాయణఖేడ్ లో టీజేఎంయూ బలపడి విధంగా సహకరించాలని కోరారు.

# కరాటే బెల్ట్ పరీక్షల్లో 100 మంది ప్రతిభ ఉత్తీర్ణులకు బెల్టుల ప్రదానం

## ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం సీనియర్ కరాటే మాస్టర్ నగేష్



**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్:–** ఆత్మరక్షణతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి కరాటే ఎంతో అవసరమని రెంజుకి షోటోకన్ స్పోర్ట్స్ కరాటే ఆఫ్ ఇండియా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, సీనియర్ కరాటే మాస్టర్ నగేష్ అన్నారు. మెదక్ పట్టణంలోని గుల్షన్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే కలర్ బెల్ట్ పరీక్షల్లో ఆయన మాట్లాడారు. రెంజుకి షోటోకన్ స్పోర్ట్స్ కరాటే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షలకు నగేష్ చీఫ్ ఎగ్జామినర్‌గా, విద్యాసాగర్, నాగేంద్ర, మణివానం పరిశీలకులుగా వ్యవహరించినట్లు కరాటే మాస్టర్ దినాకర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు.పసుపు, ఆరంజ్, గ్రీన్, బ్లూ, బ్రౌన్ బెల్ట్ విభాగాల్లో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నగేష్ బెల్టులు ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో ముఖ్యంగా అమ్మాయిలు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవడం అత్యవసరమన్నారు. కరాటేకు ఎస్‌జీఎఫ్ఐ, యూనివర్సిటీ, ఆసియా క్రీడలు, ఒలింపిక్ స్థాయిల్లో గుర్తింపు లభిస్తోందని, కరాటే సాధనతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం పెరుగుతాయని పేర్కొన్నారు.పరీక్షల్లో పసుపు బెల్ట్ విభాగంలో ప్రణయ్, తేజేశ్వర్, వాన్షిక, అన్విత, సహస్ర, జున్ను; ఆరంజ్ బెల్ట్‌లో అక్షర, సన్నీ, సుప్రీత్, సుహార్షిత్, నవదీప్; గ్రీన్ బెల్ట్‌లో సమీన్, శ్రీవల్లి; బ్లూ బెల్ట్‌లో రణవీర్ సింగ్, త్రిజల్ సింగ్, శ్రేయాస్, విహాన్, శివమ్స్, సాక్షి, దీక్షిత, అధ్య; బ్రౌన్–4 బెల్ట్‌లో అక్షయ్; బ్రౌన్ బెల్ట్‌లో అనన్య విలాసిని, మహాస్వి, మెఘావర్షిక ఉత్తీర్ణులయ్యారు.ఈకార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభు, అఖిల్, అభిరామ్, తణ్మయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ మండలంలో నూతన కామధేను గో సేవా ట్రస్ట్ ఏర్పాటు






**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి** మెదక్ మండలం చిట్యాల రెవెన్యూ గ్రామ సమీపంలోని పెద్దబాయి తండా శివారు ప్రాంతంలో ఆదివారం రోజు నూతనంగా ఏర్పాటుచేసిన కామదేను గో సేవా ట్రస్టును చిట్యాల సద్గురు నాగనాథ్ స్వామి ఆధ్వర్యంలో ఈ గోశాల ట్రస్ట్ ను 12 సంవత్సరాలుగా నడిపిస్తున్న నాగనాథ్ స్వామిని చైర్మన్ గా ఎన్నుకున్నారు.అలాగే నూతనంగా కామదేను గో సేవా ట్రస్టును ఏర్పాటు చేశారు.ఈ నూతన కమిటీ అధ్యక్షులు చోళ రామ్ చరణ్,ఉపాధ్యక్షులు పూల మల్లేశం,ప్రధాన కార్యదర్శి ఒంటరి రాజేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి పట్లూరి రాంరెడ్డి,కార్యదర్శి నోముల వెంకటలక్ష్మి,కార్యవర్గ సభ్యులతో సహా అందరి పెద్దల సమక్షంలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ నూతన కమిటీ అధ్యక్షులుగా నన్ను ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మనమందరం కలిసి ఈ గోశాలను అభివృద్ధి కోసం ఎవరికి తోచినంత వారు విరాళాలు ఇచ్చేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు.ఈ గోశాల ట్రస్టును అభివృద్ధి పరిచేందుకు నూతన కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి మెంగర్తి సుధాకర్,ఉపాధ్యక్షులు జాలది వెంకట్రావు, కార్యదర్శి కుషశీగుల అశోక్ గౌడ్,సంయుక్త కార్యదర్శి పిట్టల శివకుమార్, కార్యదర్శి పిప్పిరి రవీందర్, కార్యవర్గ సభ్యులు బోయిని దుర్గేష్,చిల్వరి బాబు,గాలి భూమయ్య, బాదావత్ సోమ్లా నాయక్,పిట్టల పాపయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# నాగారం రాజ్ సుఖ్ కాలనీ 40 ఫీట్ల రోడ్డు సమస్య పై సమావేశం



**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని రాసుఖ్ నగర్ అన్నపూర్ణ కాలనీలో నెలకొన్న రోడ్ల సమస్యపై నేడు స్థానిక ప్రజలతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమయ్య యాదవ్, జీవన్ రెడ్డి అద్వర్యం లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు కౌకుట్ల జీవన్ రెడ్డి, శ్రీశైలం, బాల నరసింహ, కాలనీ అధ్యక్షులు జె. దాసు , జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న రోడ్ల సమస్యలపై స్థానికులతో విస్తృతంగా చర్చించి వారి అభిప్రాయాలు, సూచనలను తెలుసుకున్నారు. అలాగే 40 అడుగుల ప్రతిపాదిత రహదారికి సంబంధించిన అంశంపైనా చర్చించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు అనుకూలంగా త్వరితగతిన పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఉప్పల్ లో పోచమ్మకు కుమ్మరుల తొలి బోనం ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ లో బోనాల సందడి మొదలైంది. ఆదివారం పోచమ్మకు కుమ్మరులు తొలి బోనం చేశారు.కుమ్మరుల తొలి బోనంకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కుమ్మరి పెద్దలతో కలిసి ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గుమిడెల్లి నారాయణ,గుమిడెల్లి యాదయ్య,గుమిడెల్లి మల్లేష్, భాస్కర్ ,బుల్లెట్ కృష్ణ,గుమిడెల్లి రాజు,గుమిడేలి మహేష్,పొట్లూరి కృష్ణ,పొట్లూరి వెంకటేష్,పొట్లూరి శ్రీనివాస్,మహేష్,సదాసాయి భిక్షపతి,గుమిడేలి శ్రీనివాస్,గుమిడెల్లి అశోక్, ప్రశాంత్ రెడ్డి, నరేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహావారాహి ఆశాడ గుప్త నవరాత్రి ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి దంపతులు



**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని శ్రీ మహావారాహి దేవి ఆశాడ గుప్త నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ఐదవ రోజు నిర్వహించిన చండీ హోమంలో నాగారం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి తమ సతీమణితో కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, రాష్ట్రంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ప్రార్థించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో నాగారం పరిసర ప్రాంతాల నుంచి విచ్చేసిన అనేక మంది దంపతులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని చండీ హోమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. శ్రీ మహావారాహి అమ్మవారి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

# ముని దేవునిపల్లి 92 సర్వేనెంబర్ గల భూమి 1.50 వేల కోట్లు భారీ కుంభకోణం రైతులను నిండా ముంచించిన అధికారులు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మునిదేవుని పల్లి గ్రామంలో 92 సర్వేనెంబర్ గల భూమి ప్రభుత్వం కొనుగోలు 1.50 వేల కోట్ల భారీ కుంభకోణం జరిగినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు సూస్తు సూడంటూ అధికారులు 1 ఎకరముకు 20 లక్షల 75 వై?యులు ఖాతాలోకి డబ్బులు కొంతమంది రైతులకు అందని డబ్బులు అయోమయంలో రైతులు ప్రతి రైతు దగ్గర 1ఎకరం 30 గుంటలు 10 గుంటలు 5 గుంటలు కొట్టి వెత అధికారులు 300 ఎకరాలలో 4రా ఎకరాలు మిగులుబాటు 15 ఎకరాలు గ్రామ పంచాయతీ కీ ఇంకా 25 ఎకరాలు మాయం ఇంకా భారీ మొత్తం లో నష్ట పోతున్న రైతులు తదుపరి విచారణ జిల్లా కలెక్టర్ గారికి ఎంక్వయిరీ కోరిన గ్రామస్తులు అన్నారు

# ఘనంగా శ్యామ్ కుమార్ బర్త్ డే వేడుకలు...




**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్** /.కంటోన్మెంట్ బోర్డు ఏడో వార్డ్ మాజీ సభ్యుడు లిశ్రీ ప్యారసాని శ్యామ్ కుమార్ లిబర్త్ డే వేడుకలు ఆదివారం తిరుమలగిరి లాల్ బజార్ లోని శ్రీ శ్రీ శ్రీ మహంకాళి దేవాలయం సమీపం లోని బి ఆర్ స్ పార్టీ కార్యాలయం లో మహిళా కార్యాకర్తలు.. ముఖ్య నాయకుల నడుమ కొలహాలంగా జరిగాయి.. కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు..బర్త్ డే వేడుకల్లో పర్వేజ్ ఖాన్. వెంకటేష్. రాజారెడ్డి. ఉమేష్. వేణుగోపాల్. నందు కుమార్. సోమయ్య. కుర్మయ్య. శేఖర్. నవీన్. ఆర్కే రామ్. సువర్ణ. విక్టోరియా. పద్మ. అనురాధ రెడ్డి. రాగిణి. మ్యాగీ లు పాల్గొన్నారు..

# ఆగస్టు నుంచి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ



**సదాశివపేట వాస్తవ తెలంగాణ** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మరోసారి ప్రజా పంపిణీ వ్యవస్థ లో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది,3 నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణ యం తీసుకున్నట్టు తెలుస్తుంది వచ్చే నెల ఆగస్టు, సెప్టెంబర్ అక్టోబరు నెలలకు సంబంధిం చిన రేషన్ బియ్యా న్ని ఒకేసారి అందిం చనున్నారు. ఈ మేర కు కేంద్రం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయ టంతో ఆగస్టు 1 నుంచి మూడు నెలల బియ్యం పంపి ణీకి పౌర సరఫరాల శాఖ అధికారులు ఏర్పా ట్లు చేస్తున్నారు సాధారణంగా ప్రతి నెల మొదటి 15 రోజులు మాత్రమే డీలర్లు రేషన్ బియ్యం ఇచ్చేవారు. వచ్చే నెలలో 3 నెలల రేషన్ ఒకేసారి ఇవ్వ నుండటంతో ఆగస్టు లో 31 రోజులు దుకాణాలు తెరచి బియ్యం అందించా ల్సి ఉంది. ప్రతి రేషన్ కార్డుదారు మూడు సార్లు వేలి ముద్రలు వేయాల్సి ఉంటుంది. అన్నారు.

# సంగారెడ్డి నియోజకవర్గం లో ఒక్క ఓటు మిస్ కావద్దు

**.... కాంగ్రెస్ బిఎల్ఏ లకు, నాయకులకు జగ్గారెడ్డి ,నిర్మల ఆదేశం**

**సర్ ప్రక్రియ అమలు తీరు పై సమీక్షించేందుకు కాంగ్రెస్ బిఎల్ఏ లు, ముఖ్య నాయకులతో జగ్గారెడ్డి, నిర్మల అత్యవసర సమావేశం**




**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి నియోజకవర్గం లో అర్హులైన ఏ ఒక్కరి ఓటు మిస్ కాకుండా కాంగ్రెస్ బిఎల్వో లు, నాయకులు జాగ్రత్తలు తీసుకోవాలని జగ్గారెడ్డి ఆదేశించారు. గత నెల రోజులుగా అమలవుతున్న సర్ ప్రక్రియ పై ఆదివారం సంగారెడ్డి పట్టణం లోని క్లాసిక్ గార్డెన్స్ లో కాంగ్రెస్ బిఎల్ఏ లు, ముఖ్య నాయకులతో జగ్గారెడ్డి, నిర్మల అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సర్ ప్రక్రియ కు ఇంకా పది రోజుల గడువు మాత్రమే ఉండటం తో ఆదివారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ ముఖ్య నేతలతో జూమ్ సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో సంగారెడ్డి లో ఆదివారం సాయంత్రం బిఎల్ఏలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సంగారెడ్డి నియోజకవర్గం లోని 282 బిఎల్ఏ లతో ఒక్కొక్కరితో జగ్గారెడ్డి ముఖాముఖి గా మాట్లాడారు. ఇప్పటి కి ఎన్ని ఫారాలు పంపిణీ చేశారు, ఇచ్చిన ఫారాల్లో ఎన్ని తిరిగి వచ్చాయి, ఇంకా ఎన్ని రావాల్సి ఉంది అని అడిగి వారి నుండి సమాచారం తీసుకున్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జి మీనాక్షి నటరాజన్ లు సర్ ప్రక్రియ పై దిశా నిర్దేశం చేశారని, వారి ఆదేశాల మేరకు ప్రతీ ఒక్క బిఎల్ఏ లు స్వయంగా తమ వార్డు పరిధి లోని ప్రతీ ఇంటికి వెళ్ళాలని, ఏ ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా ప్రతీ ఓటు నమోదు జరిగేలా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు సంగారెడ్డి నియోజకవర్గం లో 66.67% ఓటరు నమోదు పూర్తయిందని, గడువు పది రోజులు ఉన్నప్పటికీ రానున్న ఐదు రోజుల్లో మొత్తం ప్రక్రియ పూర్తి కావాలని ఆదేశించారు. మూడు రోజుల తర్వాత మరొకసారి సమీక్ష సమావేశం నిర్వహిస్తానని ఆలోపు దాదాపు పూర్తయ్యేలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, ఆత్మ చైర్మెన్ ప్రభు, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ గడువును వినియోగించుకోవాలి ఎమ్మెల్యే సంజీవరెడ్డి..



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బూత్ స్థాయి ఏజెంట్లకు బిఎల్ఓ లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి , తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఢ నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మహ్మద్ ఫహీం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయి ఏజెంట్ బిఎల్ఓ తమ పరిధిలోని గ్రామాల్లో పర్యటించి, అర్హులైన ప్రతి ఒక్క ఓటరుతో 'ఎస్ఐఆర్' సర్ ఫారమ్‌లను పూర్తిస్థాయిలో నింపించాలి.ఉపాధి, చదువుల నిమిత్తం హైదరాబాద్‌తో పాటు ఇతర సుదూర ప్రాంతాలకు వెళ్లిన వారి ఓట్లను కూడా గుర్తించి, వారిని సంప్రదించి 'ఎస్.ఐ.ఆర్' ప్రాముఖ్యతను వివరించాలి.రాబోయే 10 రోజుల పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఏజెంట్లు పూర్తి సమయాన్ని ఈ 'ఎస్.ఐ.ఆర్' సర్ కార్యక్రమానికే కేటాయించి, నియోజకవర్గంలో దీనిని వంద శాతం విజయవంతం చేయాలి.తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మహ్మద్ ఫహీం గారు మాట్లాడుతూ.క్షేత్రస్థాయిలో బూత్ ఏజెంట్లు క్రియాశీలకంగా వ్యవహరించి, ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమైన ఈ ఓటరు నమోదు, సవరణల అవగాహనను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని కోరారు.కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సర్పంచ్లు,మున్సిపల్ కౌన్సిలర్లు,బూత్ స్థాయి ఏజెంట్లు, ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి జీవిత కాల సాఫల్య పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంవిద్యా సామాజిక, పర్యావరణ రంగాలలో విశిష్ట సేవలందించిన సదాశివపేట మండల విద్యాధికారి ఎన్.శంకర్ మరియు నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ గార్లకు ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి జీవిత కాల సాఫల్య పురస్కారాలు లభించాయిహైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలోచైర్మన్ శ్రీమతి కమలా మనోహర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన జాతీయ విద్యావేత్తల విశిష్ట పురస్కారాలు 2026 ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి, ప్రముఖ చలన చిత్ర నటుడు పృథ్వీరాజ్ చేతుల మీదుగా ఈ పురస్కారాలను అందజేశారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూఎన్.శంకర్ మండల విద్యాభివృద్ధికి విద్యార్థులసర్వతోముఖాభివృద్ధికిపర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు చేసిన కృషిని కొనియాడారు అలాగే ప్రధానోపాధ్యాయులు పోట్రు.రామకృష్ణ ప్రాథమిక విద్య బలోపేతంవిద్యార్థుల్లో సామాజిక స్పృహ కల్పించడంనూతన బోధనా పద్ధతులు,పర్యావరణం సామాజిక సేవలను ప్రశంసించారు ఈ కార్యక్రమంలోరాజశేఖర్ కృష్ణవేణిరమాదేవిపూజ సుజాత తదితరులు పాల్గొన్నారుజాతీయ స్థాయి జీవిత కాల సాఫల్య పురస్కారాలు అందుకున్న మండల విద్యాధికారి ఎన్. శంకర్ మరియు ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ లను పలువురు ప్రజా ప్రతినిధులువివిధ పాఠశాలలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులుహృదయపూర్వకంగా అభినందించారు.

## భగాయత్ ఫేస్-2లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాననన్నా పరమేశ్వర్‌రెడ్డి..




**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ ఫేస్-2లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇక్కడి వాసవి మెట్రో పోలిస్ గ్రేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ ఆహ్వానం మేరకు పరమేశ్వర్‌రెడ్డి ఆదివారం పేస్-2లో విస్తృతంగా పర్యటించారు. అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పలు సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా వాసవి మెట్రో పోలిస్ గ్రేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ ప్రతినిధులు పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి పలు సమస్యలను తెచ్చారు. దేవాలయం, కమ్యూనిటీ సెంటర్‌కు కేటాయించిన స్థలాల పరిరక్షణకు ప్రహారీగోడలను నిర్మించాలని కోరారు. ఇదే కాకుండా కాలనీలో పెండింగ్‌లో ఉన్న అప్రోచ్ రహదారులను సైతం నిర్మించడంతో పాటు ఉన్న రహదారులను మరమ్మతు చేయించాలన్నారు. ఇక్కడి ఖాళీ స్థలాలలో వ్యర్థాలను పోస్తుండటంతో దుర్గంధంగా మారిందన్నారు. పోలీసుల నిఘాను సైతం పెంచాలన్నారు. వాసవి మెట్రో పోలిస్ గ్రేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ ప్రతినిధులు ప్రస్తావించిన అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. స్థలాల పరిరక్షణకు ప్రహారీగోడల నిర్మాణంతో పాటు రహదారుల ఏర్పాటు, మరమ్మతులను సైతం చేపట్టనున్నట్టుగా చెప్పారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పీఎన్ఆర్ స్టేడియానికి నిధుల కోసం చొరవ.20 అభివృద్ధి పనుల ప్రతిపాదన.

### రాష్ట్ర పర్యాటక, యువజన సేవలు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి వినతి.



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** మెదక్ పట్టణంలోని పీఎన్ఆర్ ఇండోర్ స్టేడియం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి రాష్ట్ర పర్యాటక, యువజన సేవలు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారులు సిద్ధం చేసిన ప్రతిపాదనలను జతచేస్తూ లేఖ అందజేశారు.డీవైఎస్‌వో జి.రమేష్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్)కు పంపిన నివేదికలో స్టేడియంలో చేపట్టాల్సిన 20 అభివృద్ధి పనులను ప్రతిపాదించారు. ఇండోర్, ఔట్‌డోర్ లైటింగ్ మరమ్మతులు, మూడు బ్యాడ్మింటన్ కోర్టులకు గ్రీన్ మ్యాట్లు, పైకప్పు లీకేజీల నివారణ, విద్యుత్ మరమ్మతులు, కొత్త ఫ్యాన్ల ఏర్పాటు, ఆదాయ వనరుల కోసం 10 షట్టర్ల నిర్మాణం, ఓపెన్ జిమ్ ఏర్పాటు, రెండో అంతస్తులో రెండు హాళ్ల నిర్మాణం, బాత్‌రూమ్‌ల మరమ్మతులు, సీటింగ్ సామర్థ్యాన్ని పెంపు,



PATLOLLA SHASHIDHAR REDDY
M.A.LLB
Advocate
Ex-M.L.A. – MEDAK
S.A.C. Member to Electricity Regulatory Commission

9063207533
Yousufpet (V)
Papannapet (M)
Medak Dist. 5023331
Cell
14/7/26

To
Sri Vakiti Srihary Garu.
Hon'ble Minister for tourism & sports Govt of Telangana

Respected Sir,

I am here with enclosing the letter of DYSO Medak district for requirement of Construction and Various repairing works at PNR Indore stadium, Medak town Medak Dist.

please consider.

Thanking you.

18 Works/Items

Yours faithfully.

P. Shashidhar Reddy
Ex MLA Medak.

707, MS-II, Old MLA's Quarters, Hyderabad, Hyderabad

పెయింటింగ్, తాగునీటి సౌకర్యం, వాచ్‌మన్ గది, సీసీ కెమెరాలు, కార్యాలయ ఫర్నిచర్, నెలవారీ నిర్వహణ నిధులు, పరిశుభ్రత కోసం ఇద్దరు సిబ్బంది నియామకం వంటి పనులను చేపట్టాలని సూచించారు.ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపి తక్షణమే నిధులు విడుదల చేస్తే మెదక్ జిల్లాలో క్రీడాకారులకు మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మంత్రిని కోరారు. స్టేడియం అభివృద్ధితో జిల్లా క్రీడారంగానికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.

## తైక్వాండోతో క్రమశిక్షణ.. స్పోర్ట్స్ కోటాతో ఉద్యోగ, విద్యా అవకాశాలు

### అచ్చంపేటలో ఘనంగా జిల్లా స్థాయి పాండ్ ఛాంపియన్షి ప్-2026




**నాగర్ కర్నూలు వాస్తవ తెలంగాణ** క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు పోకల మనోహర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు వెన్ను శ్రీనివాసులు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అచ్చంపేట పబ్లిక్ క్లబ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్--2026 పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన సబ్ జూనియర్, క్యాడెట్, జూనియర్, సీనియర్ విభాగాల క్రీడాకారులు క్యోరుగి, పూమ్సే విభాగాల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు పోకల మనోహర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు వెన్ను శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తైక్వాండో వంటి మార్షల్ ఆర్ట్స్ యువతలో ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించే పట్టుదల, ఏకాగ్రతను అలవర్చుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తల్లిదండ్రులు, క్రీడా సంఘాలు మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కే. శ్రీహరి మాట్లాడుతూ తైక్వాండో ఒలింపిక్ క్రీడగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని తెలిపారు. జాతీయ, రాష్ట్ర ప్రభుత్వాల్లో విద్య, ఉద్యోగ అవకాశాల్లో స్పోర్ట్స్ కోటా కింద 2 శాతం రిజర్వేషన్ అమలులో ఉందని చెప్పారు. తైక్వాండో ద్వారా అనేక మంది ప్రభుత్వ ఉద్యోగాలు, బీటెక్ కళాశాలల్లో ప్రవేశాలు సాధించారని గుర్తుచేశారు. ఈ ప్రాంతానికి చెందిన యువత కూడా క్రీడల్లో రాణించి స్పోర్ట్స్ కోటా ద్వారా ఉన్నత అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన 46 మంది క్రీడాకారులను ఆగస్టు 8, 9, 10 తేదీల్లో కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను అక్టోబర్‌లో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయినిలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నట్లు వెల్లడించారు. జిల్లా స్థాయి పోటీల నిర్వహణకు ఆతిథ్యమిచ్చి సహకరించిన అచ్చంపేట పబ్లిక్ క్లబ్ నిర్వాహకులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు అంగిరేకుల బిక్షపతి, తైక్వాండో అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు, పబ్లిక్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కానోజ్ మనోహర్ ప్రసాద్, సహాయ కార్యదర్శి మహమ్మద్ ఫయాం, కోశాధికారి పోకల ప్రవీణ్, మాజీ సర్పంచ్ పిల్లి హరిచంద్ర, పబ్లిక్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, గౌరవ సభ్యులు, నాగర్‌కర్నూల్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి బి. శేఖర్, కోచ్‌లు, రెఫరీలు, న్యాయనిర్ణేతలు, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## గోదాల్ గ్రామంలో సర్ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ రివ్యూలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నాగర్ కర్నూల్ వాస్తవ తెలంగాణ** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో సర్ ఓటర్ నమోదు ప్రక్రియ గడువును ఆగస్టు 3వ తేదీ వరకు పొడిగించడం జరిగింది. ఇప్పటివరకు కొన్ని గ్రామాల్లో 75% నుండి 80% వరకు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు అధికారులు నివేదికలు అందించారు. ఇది చాలా సంతోషించదగ్గ విషయం, అని టీపేసేసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం గోదల గ్రామంలో ఆదివారం కొనసాగుతున్న సర్ ప్రక్రియ ఓటర్ మ్యాపింగ్ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దిశగా కష్టపడిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.కానీ, మనకు ప్రతి ఒక్క ఓటూ ఎంతో కీలకం, ప్రతి ఒక్క ఓటు మన కోసమే. అందుకే 80% పూర్తయిందని మనం నిర్లక్ష్యం చేయకూడదని. మిగిలిన 20% ఓట్లను కూడా వదలకుండా నమోదు చేయించాలని,నేను మీ అందరికీ ఇచ్చే ముఖ్యమైన సూచన ఏంటంటే: మీరు ఇప్పటికే స్కాన్ చేసిన పేపర్లను (డాక్యుమెంట్లను) మరొక్కసారి క్షుణ్ణంగా రీ-చెక్ చేయండి. ఎక్కడైనా చిన్న తప్పులు దొర్లినా, సాంకేతిక లోపాలు ఉన్నా వాటిని వెంటనే సరిదిద్దండి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే మన లక్ష్యం కావాలని అన్నారు.రాబోయే ఈ రెండు మూడు రోజులు మరింత అప్రమత్తంగా ఉండి, ఈ ప్రక్రియను 100% విజయవంతం చేయాలని డాక్టర్ వంశీకృష్ణ సిబ్బందిని కోరారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794